EENADU-16.07.2011

# 20న కొట్టం విద్యా సంస్థల్లో ఉద్యోగ మేళా

**కర్నూలు విద్య, న్యూస్‌టుడే:** కొట్టం ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 20వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి తులసీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు శనివారం నుంచి 19వ తేదీ వరకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాబ్‌మేళాలో ఐబీఎం కంపెనీ వారు పాల్గొంటారని చెప్పారు. 2011 విద్యా సంవత్సరంలో బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులని పేర్కొన్నారు. వివరాల కోసం కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి బి.సంజీవ్‌కుమార్ 94901 97708 నంబరును సంప్రదించాలని కోరారు.

SAKSHI-17.07.2011

# 20న కొట్టం కళాశాలలో జాబ్‌మేళా

గద్వాల అర్బన్, న్యూస్‌లైన్: బహుళజాతి సంస్థ అయిన ఐబీఎం వారు ఈ నెల 20న కళాశాల అవరణలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కొట్టం కళాశాల సెక్రటరీ తులసీనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికకు అభ్యర్థులకు ఎలాంటి రాత పరీక్ష ఉండదని, మార్కుల పర్సెంటేజీ నిబంధనలు ఉండవని, అభ్యర్థులకు కేవలం కమ్యూనికేషన్ స్కిల్స్, మౌఖిక ఇంటర్వ్యూలు మాత్రమే నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు వేతనం నెలకు దాదాపు ₹25 నుంచి ₹30వేల వరకు చెల్లిస్తారన్నారు. ఈ నేపథ్యంలో కొట్టం విద్యాసంస్థల యాజమాన్యం ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు కొండేరులోని కొట్టం తులసిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు.జాబ్‌మేళా పూర్తి సమాచారం కోసం కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి సంజీవ్‌కుమార్ సెల్:9490197708కు సంప్రదించాలని తెలిపారు.